ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 20.12.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ధరణి పోర్టల్ స్థానంలో భూభారతి బిల్లును అసెంబ్లీ ఈ రోజు ఆమోదించింది.
2. అర్హులైన ప్రతీ భూ యజమాని హక్కులను కాపాడేందుకు భు భారతి చట్టాన్ని తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.
3. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు హైకోర్టులో ధాఖలు చేసిన పిటిషన్ పై కోర్టు ఈ నెల 30వ తేదీ వరకు అరెస్టు చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది.
4. పార్లమెంట్ ఉభయ సభలు ఈ రోజు నిరవధికంగా వాయిదా పడ్డాయి.

-----------------------------

**BILL**

ధరణి పోర్టల్ స్థానంలో భూభారతి బిల్లును అసెంబ్లీ ఈ రోజు ఆమోదించింది. వ్యవసాయ భూముల లావాదేవీలకు సరాసరి మార్గం ఇకపై భూభారతి చట్టమైంది. కాగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ బిల్లును సభలో ప్రవేశపెడుతూ అన్యాయలను అరకట్టేందుకు ప్రభుత్వం భూభారతి బిల్లును తీసుకువచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ను, 2020 రెవెన్యూ చట్టాన్ని మంత్రి విమర్శించారు. లక్షలాది మంది భూ

యజమానులు దుస్థితికి గత ప్రభుత్వమే కారణమని అన్నారు. ఈ బిల్లును ఆపడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రయత్నించారని శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ధరణి పోర్టల్ లో అనేక తప్పులు ఉన్నప్పటికి వాటిని సరిదిద్దే ప్రయత్నం ఆనాటి ప్రభుత్వం చేయలేదని మంత్రి ఎత్తి చూపారు. ఇందువల్ల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. ఈ బిల్లు ఆమెదం పొందాక స్పీకర్ గడ్డం ప్రసాద్ సభను రేపటికి వాయిదా వేశారు.

**DESK**

----------------------------

**CM**

అర్హులైన ప్రతీ భూ యజమాని హక్కులను కాపాడేందుకు భు భారతి చట్టాన్ని తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. శాసన సభ లో ఈ రోజు భు భారతి బిల్ పై చుర్చలో భాగంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ..ఈ చర్చ ద్వారా తెలంగాణ రైతులకు ఉపయోగపడే చట్టాన్ని తీసుకురావలని భావించినట్లు తెలిపారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అహంభావం, అహంకారంతో చర్చను అడ్డుకోవాలని ప్రయత్నించిందని ముఖ్యమంత్రి విమర్శించారు. సహనం కోల్పోయేలా రెచ్చగొట్టి చర్చను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసినా సభాపతి వారికి ఆ  అవకాశం ఇవ్వలేదని అన్నారు. రావి నారాయణ రెడ్డి, అరుట్ల కమలాదేవి, అరుట్ల రాంచంద్రా రెడ్డి, మల్లు స్వరాజ్యం, భీం రెడ్డి నర్సింహారెడ్డి,చాకలి ఐలమ్మ లాంటి వారు భూ పోరాటాలు చేశారని,  భూమిని ఆత్మగౌరవంగా, హక్కుగా వారు భావించారని తెలిపారు. భూమిలేని పేదలకు అసైన్డ్ పట్టాలు ఇచ్చి

ఇందిరాగాంధీ పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిజమైన భూ యజమాని హక్కులను కాపాడాలని, లేకపోతే చదువులేని వారి భూములు అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం ఉందని ఆయన చెప్పారు.

**PN**

-------------------------------

**HC**

ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో తనపై నమోదైన అవినీతి నిరోధక శాఖ కేసును కొట్టివేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు హైకోర్టులో ధాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టు ఈ నెల 30వ తేదీ వరకు అరెస్టు చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. కాగా ఈ అంశంపై అవినీతి నిరోధఖ శాఖ విచారణ చేపట్టేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. రామారావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై హైకోర్టు న్యాయమూర్తి ఎన్. శ్రవణ్ కుమార్ వెంకట్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణ ఈ నెల 27వ తేదీకి వాయిదా వేశారు.

**DESK**

----------------------

**SEETHAKKA**

భారత రాష్ట్ర సమితి మాజీ మంత్రి తారక రామారావు ఫార్ములా ఈ రేస్ విషయాలను రాజకీయం చేస్తున్నారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క విమర్శించారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ అసెంబ్లీలో మాస్క్  వేసుకుని విషయాలన రాజకీయం చేస్తోందని పార్ములా ఈ రేస్ కేసులో విచారణకు తారక రామారావు ఎందుకు

భయపడుతున్నారని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేస్ కు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ కేబినెట్ ఆమోదం పొందడం గానీ, బిజినెస్ అడ్వైజరీ కమిటీలో చర్చించలేదని సీతక్క తెలిపారు.

**DESK**

---------------------------------

**WALKOUT**

ప్రభుత్వం ఫార్ములా - ఈ కారు రేసు అంశంపై చర్చను నిరాకరించడంతో భారత రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు  ఈ రోజు శాసన సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రపంచ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను పెంచే లక్ష్యంతో ఫార్మలీ-  కారు రేసును తమ నాయకుడు తీసుకువస్తే ఆయనపై అక్రమ కేసులు పెట్టారని ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసన సభలో నిరసన తేలిపారు. ఈ అంశంపై చర్చకు వస్తేనే నిజనిజాలు ప్రజలకు తెలుస్తాయని పేర్కొన్నారు. అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్చకు అనుమతించకపోవడంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

**MIDDAY**

---------------------------------

**PREZ'S COLORS**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు  సికింద్రాబాద్‌లోని ప్రతిష్టాత్మక కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ (CDM) కళాశాలకు ఒక ఉత్సవ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కలర్స్ ను ప్రదానం చేశారు.  ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. భారత స్వావలంబన, రక్షణ రంగంలో వ్యూహాత్మక భాగస్వామ్యంతో దేశ సరిహద్దులను రక్షించడమే కాకుండా వ్యూహాత్మక విధానాలను బలోపేతం చేస్తాయని అన్నారు.

మేక్ ఇన్ ఇండియా, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, డెవలప్‌మెంట్ డిఫెన్స్ ఇండస్ట్రీ కారిడార్‌ల వంటి కార్యక్రమాలు దేశ రక్షణ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి భారతీయ, విదేశీ పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నప్పటికీ, రక్షణ రంగం - స్వదేశీ సామర్థ్యాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని రాష్ట్రపతి అన్నారు.  అలాగే దేశంలో స్వదేశీ పరిజ్ఞానంతో సాంకేతికంగా అధునాతన పరికరాలను తయారు చేయడం ద్వారా సరికొత్త దశను ప్రారంభించే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ సందర్భంగా సిడిఎం ప్రత్యేక పోస్టల్ కవర్‌ను రాష్ట్రపతి ఆవిష్కరించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ  పర్ల్స్ ఆఫ్ ఎషియంట్ ఇండియన్ విస్డమ్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. మొదటి పుస్తకాన్ని రాష్ట్రపతికి అందజేశారు.

**MSL**

----------------------------

**ACB**

అవినీతి నిరోధక శాఖ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు, మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిపై పెట్టిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసులు నమోదు చేసే ప్రక్రియలో ఉన్నామని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు స్పష్టం చేశారు. కాగా గతేడాది ఫిబ్రవరిలో హైదరాబాద్ లో ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో 54.88 కోట్ల రూపాయల  మించి చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ దాఖలు చేసిన ఫిర్యాదు పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

**DESK**

----------------------------

**LS SINE DIE**

పార్లమెంట్ ఉభయ సభలు ఈ రోజు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ ఉదయం లోక్ సభ సమావేశమైనప్పుడు... డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడం ప్రారంభించారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. పార్లమెంట్ ఆవరణలో నిరసనలు చేపట్టకూడదన్న ఆదేశాలను ఎంపీలు తప్పనిసరిగా పాటించాలని స్పీకర్ ఓం బిర్లా కోరారు. ఈ గందరగోళం మధ్య ఒకే దేశం - ఒకే ఎన్నికకు సంబంధించిన రెండు బిల్లులను పార్లమెంట్ సంయుక్త సంఘానికి సమర్పించారు. అనంతరం సభ వాయిదా పడింది. ఇదిలా ఉండగా రాజ్యసభలో ఇదే పరిస్థితి నెలకొగడంతో రాజ్యసభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. ఈ మధ్యాహ్నం సభ తిరిగి సమావేశమైనప్పుడు ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లుపై సంయుక్త పార్లమెంట్ సంఘంలో 12 మంది సభ్యులను ఎన్నుకునే తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. కాగా ఈ శీతాకాల సమావేశాల్లో నిరంతర గందరగోళ పరిస్థితులకు పార్లమెంట్ ఉత్పాదకత 40 శాతమే అని ఛైర్మన్ జగదీప్ ధన్కడ్ పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు ప్రజాస్వామ్య విలువలకు నమ్మకాన్ని పునరుద్ఘాటించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రాజ్యసభ నిరవధికంగా వాయిదా పడింది.

**NSD**

--------------------------

**మున్సిపాలిటీగా - స్టేషన్ ఘనపూర్ – జనగామ జిల్లా**

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీ చేయాలన్న ఆ ప్రాంత ప్రజల చిరకాల కోరిక శాసన సభలో మంత్రి శీధర్ బాబు ప్రకటించడంతో కల నెరవేరిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శాసన సభ సమావేశాలలో భాగంగా మున్సిపల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అసెంబ్లీ వేదికగా స్టేషన్ ఘనపూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు.

**PTC**

---------------------------------------

**ఘనంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ వజ్రోత్సవ వేడుకలు**

వ్యవసాయ రంగం దేశానికి వెన్నుముక అని, జాతి ఆర్థిక వనరు అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా ఈరోజు ప్రారంభమయ్యాయి. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈ వేడుకలను రాష్ట్ర గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. విశ్వవిద్యాలయ 6 దశాబ్దాల ప్రస్థానానికి గుర్తుగా '60' ఏళ్ల ప్రత్యేక లోగోను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య తో కలిసి గవర్నర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... వరి, తృణ ధాన్యాలు, వంగడాల పరిశోధనలో వ్యవసాయ విశ్వ విద్యాలయానిది ప్రత్యేక స్థానమన్నారు. వ్యవసాయం, హోమ్ సైన్స్ లో దేశానికి అత్యున్నత సహకారం అందించిందని గవర్నర్ చెప్పారు.

పీటిసి, రంగారెడ్డి

------------------------------

**రీనివబుల్ ఎనర్జీ పైలట్ ప్రాజెక్టు - నల్గొండ జిల్లా**

నల్గొండ జిల్లా గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సౌర శక్తి బ్యాటరీలతో పునరుత్పత్తి ఇంధనం ఉత్పత్తి చేసేందుకు జిల్లాలో కట్టంగూరు మండలం, ఐటి పాముల గ్రామానికి చెందిన 50 మంది స్వయం సహాయక  సంఘాల మహిళలతో సౌర శక్తి బ్యాటరీలు ఏర్పాటు చేయిస్తున్నామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ రోజు జిల్లా కలెక్టరెట్ లో 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళ స్వశక్తి ద్వారా పైలట్ ప్రాజెక్టు గా ఒక్కొక్కరికి లక్ష రూపాయల విలువ చేసే సోలార్  బ్యాటరీల ఏర్పాటు కు 50 లక్షల రూపాయల విలువ గల చెక్కులు అందజేశారు.

**PTC**

--------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 20TH DEC, 2024**
**SDP:HR (Released at 16:20) PAGE NO: 01**

**WALKOUT:** Members of the Bharat Rashtra Samithi (BRS) walked out of the Assembly today after the government refused to allow a discussion on Formula E car racing issue. The BRS MLAs insisted on a debate over E racing event, which was brought to Hyderabad by K T Rama Rao with the aim of enhancing Telangana's global prestige. They protested against legal cases filed against their

leader in connection with the event, claiming that truth would only be revealed through a discussion in the House. However, State government did not permit discussion, leading the BRS members to stage a walkout in protest. MIDDAY 8

**LS SINE DIE:** Both the Houses of Parliament were today adjourned sine die. When the Lok Sabha met this morning, opposition members started sloganeering over Union Home Minister Amit Shah's statement on Dr B R Ambedkar. Amid ruckus, Speaker Om Birla urged the MPs to strictly follow the rules and desist from protesting at any gate of Parliament. He also warned them of action in case of any deviation. Amid din, two bills related to One Nation One Election were referred to the Joint Committee of Parliament. Later, he adjourned the House sine die.The Rajya Sabha was first adjourned till 12 noon following uproar in the House. When the House reassembled at noon, a motion was moved to nominate 12 members to the Joint Committee of Parliament on One nation One election bill. In his valedictory remark, Chairman Jagadeep Dhankhar regretted that during this session the Productivity was just around 40 percent due to continuous disruptions. He called upon members to reaffirm their trust to democratic values. Later, he adjourned the Upper House sine die. NSD 14



**PREZ'S COLOURS:** President Droupadi Murmu has presented President's Colours to prestigious College of Defence Management (CDM) in Secunderabad at a ceremonial event. The presidential colours are testament of the professional excellence of any institute. Speaking on the occasion, the President India's self reliance and strategic partnerships in defence sector will not only protect the country's boarders but also strengthening its strategic global partnerships. The President further said the government has taken several measures to enhance

indigenous capabilities of defence industry though initiatives like Make in India, Ease of Doing Business and development defence industry corridors by encouraging Indian and foreign investors to invest in country's defence sector. President Murmu said the time is now ripe for launching a new phase of self-reliance by manufacturing technologically advanced equipment within India. The President has unveiled a special postal cover of CDM on the occasion. Governor Jishnu Dev Varma unveiled a book called Pearls of Ancient Indian Wisdom and handed over the first copy to the President. ---- MSL 15

**SEETHAKKA:** State Panchayat Raj Minister Danasari Anasuya Seethakka made scathing remarks against the Bharat Rashtra Samithi (BRS) and former minister KT Rama Rao. Talking to the media at the Assembly premises today, Seethakka accused the BRS of politicising issues by "wearing a mask" in the Assembly and questioned KT Rama Rao reluctance to face trial in the Formula E race case. The Minister criticised the BRS for not seeking cabinet approval or a discussion in the Business Advisory Committee (BAC) regarding the Formula E race. DESK 7

**BILL:** Assembly today passed Bhubharathi Bill replacing Dharani portal, which is as a one-stop destination for agricultural land transactions. Revenue Minister Ponguleti Srinivas Reddy, who tabled the Bill in the House, said the government introduced Bhu Bharati Act to prevent injustices. He criticised the Dharani portal and the 2020 Revenue Act, introduced during the previous regime. He said it caused distress to lakhs of landowners. He asserted the Bhu Bharati Act would serve as a national model for land reforms. He criticized BRS MLAs for attempting to stall Bill. The minister said that in spite of knowing that there were several errors in Dharani portal, the previous government failed to make changes. People faced several problems since commencement of portal, he added. After the Bill was passed, the Speaker Gaddam Prasada adjourned the House for tomorrow.

**ACB:** Officials in the Enforcement Directorate confirmed that they are in the process of registering cases based on the FIR filed by the Anti-Corruption Bureau (ACB) against BRS working president K.T. Rama Rao, former Special Chief Secretary Aravind Kumar and former Chief Engineer of HMDA B.L.N. Reddy. The FIR, registered following a complaint from Principal Secretary Dana Kishore, alleges irregularities in payments exceeding 54.88 crore rupees during the conduct of the Formula-E race in Hyderabad in February 2023. DESK 7

**SPORTS:** Union Minister of State for Youth Affairs and Sports Raksha Khadse today said that India's initiatives in youth-centric policies and initiatives highlight its commitment to fostering a robust and inclusive ecosystem. She said this while addressing the media in New Delhi today. Ms Khadse said that the government's Khelo India and Target Olympic Podium Scheme initiative has been fruitful as the country has won six Olympic medals and 29 Paralympic medals which was organised in Paris this year. NSD 7

**CM:** Chief Minister Revanth Reddy criticized the former Chief Minister Chandrashekhar Rao for handing over the crucial data of Dharani portal to a criminal company. In spite of CAG raising serious objections, the former Chief Minister handed over the data to that company, he said during a debate on Bhubharathi Bill replacing Dharani portal in the Assembly. He said Dharani tenders were allocated to persons who have association with former Satyam Computer Services Chairman B Ramalinga Raju arrested in a scam. Those who got Dharani tenders, were close to Chandrasekhar Rao's son KT Rama Rao who is BRS working president. He said the BRS MLAs hatched a plan to stall the proceedings in the Assembly at a time when a crucial discussion on Bhubharathi Bill was going on in the Assembly. Referring to the FIR issued against Taraka Rama Rao in E race case, Chief Minister said he was not sharing details in the House about the FIR as he would influence the investigation. DESK 13

**SUICIDE:** Unable to clear his debts, a weaver, Dusa Ganesh committed suicide in Rajanna Sircilla district. Ganesh ended his life by hanging himself at his Gandhinagar residence. He was found hanging by neighbours this morning. The

body was shifted to Sircilla government hospital for postmortem. Police found a suicide note in which Ganesh said nobody was responsible for his death and ended his life as he was unable to clear a loan of 5 lakh rupees borrowed from Sircilla Urban Bank and a private finance firm. PTC/RS 7



**HEADLINES**

1. Chief Minister Revanth Reddy criticize former Chief Minister Chandrashekhar Rao for handing over crucial data of Dharani portal to a criminal company.
2. Assembly passes Bhubharathi Bill replacing Dharani portal, which is as a one-stop destination for agricultural land transactions.
3. President Draupadi Murmu says Country's self reliance and strategic partnerships in defence sector will protect the country's borders and also strengthening its strategic global partnerships.
4. Both the Houses of Parliament adjourned sine die.

**ORDER**

CM – BILL –SEETHAKKA – WALKOUT - PREZ 'S COLOURS –

**BREAK**

ACB — MAHESH GOUD - LS SINE DIE – SPORTS – SUCIDIE – OTHER ITEMS IF ANY….

**HC:** The Telangana High Court today granted K.T. Rama Rao, the working president of the Bharat Rashtra Samithi (BRS), reprieve from arrest in connection with Formula E-car ACB case till December 30. Despite this protection, the court has allowed the Anti-Corruption Bureau (ACB) to continue its investigation into

the matter. . Justice N. Shravan Kumar Venkat of the High Court passed the order over a quash petition filed by Rama Rao and the case will be heard on 27 th of this month, and the state has been directed to submit its reply by that date.     MSL